422118901

ధనమె దైవంబయ్యె దర్పంబె మతమయ్యె
స్వార్థమె బుద్ధికి స్థానమయ్యె
అహము భూషను అయ్యె ఆశలందంబయ్యె
ధర్మంబు వమ్మయ్యె ధరణిలోన
దయయు దగ్ధంబయ్యె నయము హీనంబయ్యె
కపటమే జీవిత కాంతులయ్యె
ప్రేమను రాగముల్ కామ రోగములయ్యె
శృతులకు గోదారి గతియియయ్యె
బ్రతుకు బరువయ్యె మెతుకు గతులు తప్పె
గ్రాటిట్యూడన్నది గాలికెగిరె
కలిని విద్యల క్వాలిఫికేషనిదియె
జోరాజోరరా! ఏవందు జీవితంబు
మానవత్వంబు యేమందు మంటగలసె.
ఉద్యోగములు చేయ నువిదలందరు బోవ
గృహకృత్యములు దీర్చు గృహిణి యెవరు ?
ఆలు మగ లిరువురు ఆఫీసులకు బోవ
గృహముల దిద్దెడు గృహిణి యెవరు?
పర బాలురకు నేర్ప పాఠశాలల కేగ
తమ బాలురకు నేర్పు తల్లులెవరు?
పుస్తకాల్ చేపట్టి పురుషుల వలె బోవ
వంటయింటిని దిద్దు వనిత యెవరు?
డబ్బువలన కలుగు యిబ్బంది తీరిన
ఇంటిలోన కొరత యెంత యుండు
సుఖము చూడబోవ సున్నయె ఉద్యోగ
పదవి యందున్న పడతికెప్పుడు.

ప్రియమైన విద్యార్థులారా! విద్యాబోధకులారా! విద్యాభిమానులారా!

భారతీయులు ధర్మపరాయణులు. న్యాయమే భారతీయులకు ఆటపట్టు. సువిశాల హృదయులు, శాంతి కాములు అయిన విద్యార్థులే సత్యధర్మములకు వారసులు

సత్యవచనమును, ధర్మాచరణమును తగిన శక్తిసామర్థ్యములతో కృషి చేయాలి. విద్యార్థులు నేడు దేశమును కాదు రక్షించవలసినది. సత్యధర్మములను రక్షించాలి. ప్రపంచము సత్య ధర్మములపైనే ఆధారపడి వుంటుంది. సత్యధర్మములు ప్రపంచమును మోయుచున్నవి. సత్యధర్మములను రక్షించిన ప్రపంచము సుక్షేమముగా వుంటుంది. విజయము సత్య ధర్మములనే వరించుతుంది గాని భుజబలమును, బుద్ధిబలమును, ధనబలమును అధికారబలమును, ఆయుధబలమును యేమాత్రము లొంగదు. కనుక విద్యార్థులు సుశీల హృదయులై పవిత్రమైన సత్యధర్మములను వారసులని భావించి వాటిని అభివృద్ధి గావించుటకు తగిన కృషి చేయాలి.

సామాజిక జీవితమునకు, మానసిక సేమకు మూలమై, ఆధారమై వున్న సత్యమునకు రూపకల్పనయే యీ విద్య. దివ్యమానవ మనస్తత్వాన్ని, దివ్యభావాన్ని విద్యా దర్పణమందు మాత్రమే చూడగలరు. కేవలం సృష్టిచే మనం బంధింపబడక, సృష్టినే పరిపాలింపగలిగే శక్తిసామర్థ్యములను మనలో ఆవిర్భవింప చేసుకోవాలి. ఇట్టి దివ్యమైన మానసిక తత్వాన్ని అర్థము చేసుకున్న వ్యక్తులు మాత్రమే ప్రపంచముతో, సమాజముతో, సృష్టితో మానవుని యందున్న సమస్త శక్తులతో సంబంధబాంధవ్యాన్ని అభివృద్ధి గావించుకోవచ్చును. విద్య యొక్క చైతన్యము వ్యర్థమైనది కాదు. అహంకారపరమైనప్పుడు యిది ఒక విధమైన సంకుచితముగా మారిపోతుంది. ఆత్మపరమైనప్పుడు సార్థకమవుతుంది. కనుక విద్యార్థులు అహంకారమునకే మాత్రము అవకాశమివ్వక ఆత్మ విశ్వాసం చేత విద్యనభ్యసించి, అభ్యసించిన విద్యను సమాజమునందు తాము అనుభవించి తోటి మానవులకు దాని విశిష్టత నందించటానికి కృషి చేయాలి. విద్యలనగా కేవలం అక్షర జ్ఞానము మాత్రమే కాదు. మానవత్వము నందున్న దివ్యత్వములో సత్యధర్మములను అవ్యక్తం గావించుకొని మనము అనేక రకములుగా కష్టములకు గురైపోతున్నాము. మానవుని యందు వ్యక్తం గావలసినవి సత్యధర్మములే. కానీ యీనాటి విద్యాసంస్థలన్నీ కేవలం పట్టములు మాత్రము అందించటమే ఒక ప్రధానలక్ష్యముగా భావించి కేవలం పట్టములనందించే కర్మాగారములుగా తయారౌతున్నాయి. పట్టము నందుకోటం మాత్రమే విద్య యొక్క విశిష్టత కానేరదు. నీతి వర్తనను అభివృద్ధి గావించుకోవాలి. ఇంద్రియ నిగ్రహం పోషించుకోవాలి. ఇదే విద్య యొక్క ప్రధాన కర్తవ్యము.

ఈనాటి విద్యలు విద్యార్థుల యొక్క హృదయాన్ని కఠినం గావించుతున్నాయి. విద్యార్థుల యొక్క హృదయములు పాషాణముల వలె మారుతున్నాయి. దయాప్రేమలు శూన్యమైపోయినవి. సహనము, సానుభూతి అంతర్ధానమైపోయినవి. పేదల మానవాళికి సేవ చేయవలసిన విద్యార్థులు స్వార్థము స్వప్రయోజనములలో తమ జీవితాన్ని పోషించుకోటానికి కృషి చేస్తున్నారు. స్వార్థము, స్వప్రయోజనములను నిర్మూలం గావించాలి. సమాజసేవయే సరైన సాధన అని భావించాలి. భారతీయ సంస్కృతి చాలా పవిత్ర

మమైనది. దీనితో పోల్చదగినది మరొకటి లేదు. కాని ఆధునిక యుగములో అతి వేగంగా అభివృద్ధి గావించుకుంటూ వచ్చిన సాంకేతిక విజ్ఞాన శాస్త్రము ఒక పెద్ద పెనుగాలి వలె వీచి భౌతికమైన జీవితంలో అనేక విధములైన మార్పులు వస్తున్నాయి. భౌతికంగా, లౌకికంగా, వైజ్ఞానికంగా మానవాళి ఉన్నత స్థాయి పొందినది నిజమే. కాని నైతికంగా, ధార్మికంగా, ఆధ్యాత్మికంగా అనేక విధాల దిగజారిపోయింది. నైతిక విలువలను కాలరాసింది. కేవలం సుఖ సంతోష, భోగ భాగ్యముల నిమిత్తమై యంత్రములను నిర్మించుకొనుచున్నామే గాని తిరిగి ఆ యంత్రములకు మనము బానిసలమై పోతున్నామనే విజ్ఞానం వీరిలో శూన్యమై పోతున్నది. కనుక విద్యార్థులు సాంకేతిక విజ్ఞానమును సక్రమమైన మార్గంలో అనుభవించటానికి కాని వినియోగించుకోవటానికి గాని తగిన కృషి చెయ్యాలి. సాంకేతిక విజ్ఞాన శాస్త్రము చెడ్డది కాదు. కాని దానిని వినియోగించుకునే విధానములో మనం కొన్ని మార్పులు గావించుకోవాలి. ఇట్టి మార్పులు గావించుకునే శక్తి సామర్థ్యములు విద్యార్థియందు వుండి కూడా దానిని సద్వినియోగం చేసుకోలేక పోతున్నాడు.

సమాజము నైతికంగా చాలా దిగజారిపోతున్నదనే విషయం దేశహితులైన వారికి, లోకసాంప్రదాయం అభివృద్ధి గావించాలనే అభిలాష కలిగిన వారు కూడా దీనికి తగిన శ్రద్ధ అభివృద్ధి పరచటం లేదు. లోకహితులు, సంఘశ్రేయోభిలాషులే ఈ విధమైన ఉత్సాహప్రోత్సాహములందించకున్న యువకులు ఏ గతి పట్టగలరు? తెలుగులో ఒక సామెత వుంది. ఆవు పంటలో పడి మేస్తూ వుంటే దూడ గట్టుపైన వుంటుందా? దేశక్షేమము నాశించి, దేశ విశ్వాసమును విశ్వసించి అనేక విధములుగా దేశ సౌభాగ్య నిమిత్తమై ప్రచండమైన బోధలు సలుపుతున్న పెద్దలే దీనికి తగిన శ్రద్ధను వహించకుండా వుండిన పిల్లలే రీతిగా దీనిని అభివృద్ధి గావించగలరు? కనుక మొట్టమొదట చదువుతో బాటు విద్యార్థులు సంస్కారం కూడా అభివృద్ధి గావించుకోవాలి. విద్యార్థులు చక్కని సంస్కారముతో జీవించవలెనన్న తల్లి తండ్రులు దీనికి చక్కని ఆదర్శమును అందించాలి. తల్లితండ్రులు గొప్ప సంస్కారులుగా వుండినప్పుడే విద్యార్థులు కూడా గొప్ప సంస్కారం అభివృద్ధి పరచుకోగలరు.

దురదృష్టవశాత్తు ఈనాడు తల్లితండ్రులు కూడా చక్కని సంస్కారము అభివృద్ధి గావించుకోటం లేదు. గొప్ప గొప్ప విద్యావంతులై వుండవచ్చును. గొప్ప ధనవంతులుగా వుండవచ్చును. భారతీయ సంస్కృతిని విశ్వసించవచ్చును. కాని ఆచరణలో శూన్యముగా వుండవచ్చును. అట్టి తల్లి తండ్రుల వలనే విద్యార్థుల యొక్క దురవస్థలు ఈ రకమైన మార్గములో ప్రయాణం సలుపుతున్నాయి. తల్లి తండ్రులు తిట్టుకుంటూ లేస్తే వారి బిడ్డలు కొట్టుకుంటూ లేస్తున్నారు. దురదృష్టవశాత్తు ఈనాటి విద్యార్థులకు తగిన ఉత్సాహప్రోత్సాహములందించి భావిపౌరులుగా తయారుచేసే శక్తిసామర్థ్యములు పెద్దలు కోల్పోతున్నారు. తమ బిడ్డలు గొప్ప విద్యావంతులు కావాలని ఆశిస్తున్నారు.

మంచి జీతమునందుకోవాలని ఆశిస్తున్నారు. కాని ఉత్తమ పౌరులుగా తయారు కావాలని ఆశించే తల్లితండ్రులు చాలా తక్కువ. దండిగ ధనము సంపాదించి కుమారునికందించటమే తల్లితండ్రుల కర్తవ్యమని భావిస్తున్నారు. కేవలం ఉన్నతమైన పేరు సంపాదించాలని ఆశిస్తున్నారు. కాని ఉన్నత ఆదర్శవంతమైన సుగుణములు కలగాలని ఆశించటం లేదు. అంతే యింతో వివేకముతో ఆధ్యాత్మిక భావంతో ప్రవేశించిన విద్యార్థులను కూడను కూలద్రోస్తున్నారు తల్లితండ్రులు. భక్తి ప్రపత్తులతో, వినయ విధేయతలతో, శాంతి సంస్కారములతో అభివృద్ధి గావించుకున్న కుమారులను, యివన్నీ యిప్పుడు యీ చిన్న వయస్సులో నీకెందుకురా అని వారిని ఖండించి, వారిని చెడు మార్గము పట్టించే హిరణ్యకశిపులుగా తయారవుతున్నారు తండ్రులు. ఇంతేకాదు. పిల్లలెట్టి అపవిత్ర కర్మలాచరించినా ధర్మ విరుద్ధమైన కర్మలాచరించినా, చెడు మార్గము పట్టినా, తమ కుమారులు చాలా గొప్పవారని సమర్థించుకునే దుర్భావములు వీరిలో అభివృద్ధి యై పోతున్నాయి. వారియొక్క తప్పులను సరియైన రీతిలో వారికి చెప్పి మంచి మార్గములో ప్రవేశింప చేయటానికి తగిన కృషి చేయటం లేదు. పిల్లలు తెలిసో తెలియకో చెడు మార్గం పట్టినప్పుడు తెలుసుకున్నటువంటి పెద్దలు వారిని సక్రమ మార్గంలో పెట్టటానికి తగిన కృషి చేయాలి. ఈ విధంగా పిల్లలను సమర్థించుకుంటూ పోవటం వల్లనే ధృతరాష్ట్రుని యొక్క పిల్లలవలె తయారవుతున్నారు. ఈనాటి తండ్రులు హిరణ్యకశిపులు, ధృతరాష్ట్రులు కావటం చేతనే విద్యార్థులు కౌరవులుగా తయారౌతున్నారు. విద్యార్థుల యొక్క దోషమేమాత్రం లేదు. తల్లితండ్రులే వీరిని చెడు మార్గం పట్టిస్తున్నారు. ఇది గొప్ప ప్రేమయని భావిస్తున్నారు. ఇది ప్రేమ కాదు. వారి భవిష్యత్తుకు చాలా అపకారం గావిస్తున్నారు. ఇలాంటి చెడు మార్గం పట్టించే వ్యక్తులభివృద్ధి గావటం చేతనే విద్యాసంస్థలు క్రమక్రమేణా వికార మార్గములను అనుసరిస్తున్నాయి. ఇది నా జాతి, యిది నా సంస్కారము, యిది నా వారసత్వము అనేటువంటి జ్యోతి విద్యాసంస్థల గుండెలో ఆరిపోయింది. ఈనాటి విద్యార్థుల గుండెలో యిది నా సంస్కృతి, యిది నా వారసత్వము, యిది నా యొక్క మానవ జాతి అనే విశ్వాసము అనే జ్యోతిని వెలిగింపచేయాలి.

విద్యార్థులారా! కలిమి బలిమి యివి ప్రధానము కావు. శీలమే ప్రధానము. ధృతరాష్ట్రుడు ఎంత కలిమి కల్గినటువంటి వాడు. కడకు యేమైపోయాడు. శీలరహితులైన పుత్రులనుంచుకోటం చేతనే తన యొక్క కలిమి అంతా కొలిమి లోకనే కాలిపోయింది. బలము ఏ బలము? ధన బలమా? భుజ బలమా? బుద్ధి బలమా? సుగుణ బలము కావాలి. ఈనాటి విద్యలన్నీ కేవలం తెలివితేటలను పెంచుతున్నవి గాని సుగుణములను పెంచటం లేదు. కనుక సుగుణములను పెంచే విద్యను మనం అభివృద్ధి గావించుకోవాలి. సుగుణవంతులు తయారు కావాలి. ఈనాటి ఆధునిక విద్య మనకవసరం లేదు. నూతన సమాజం మనకక్కర లేదు. నూతన విద్యామార్పులు మనకు

అక్కర లేదు. గుణవంతులైన స్త్రీ పురుషులు చాలా అవసరం. గుణవంతులైన విద్యార్థినీ విద్యార్థులు వున్నప్పుడే దేశము లోక కళ్యాణంగా వుంటుంది.

విద్యార్థులారా! మీరు గుర్తించవలసినది మానసిక పరివర్తన. కావలసినంత రాజకీయ పరివర్తన జరుగుతోంది. ఆర్థిక పరివర్తన జరుగుతోంది. కాని మన భారతీయ సంస్కృతి యొక్క పవిత్రతను మనం సరియైన రీతిలో అభివృద్ధి గావించటం లేదు. ఆధ్యాత్మిక పరివర్తన అత్యవసరం. ఆధ్యాత్మిక పరివర్తన లేకపోవటం చేతనే యీ అంధకారపరమైన జగత్తులో అశాంతికి, అనాచారమునకు, అసత్యమునకు గురౌతున్నాము. హైందవ సాంప్రదాయములో 'సత్యం వద - ధర్మంచర' ఇవి రెండే మన ప్రాణ సమానమైనవి. ఈ రెండింటిని మనం నిర్మూలం చేసుకున్నాం. ధనమే ప్రధానమైనదని మనము విశ్వసిస్తున్నాం. ఈనాటి విద్యార్థులకు ధనమే దైవము. దుర్గుణములే పూజా ద్రవ్యములు. మానవత్వమే యీ పేధమునకు బలి. మానవత్వం పోయిన తరువాత మానవుడు ఎక్కడ వుంటాడు. ఈ మానవతా విలువలు పెంచుకునేందుకు తగిన కృషి చెయ్యాలి. ఈ మానవతను పెంచుకునే నిమిత్తమై తగిన కృషి చేయాలి. దీనికై మనము విద్యనభ్యసించాలి. దీనినే యీనాడు మనం పోషించాలి. ప్రేమ బీజములు నాటి, సహన ప్రసూనములు వికసింపచేసి, శాంతి ఫలమును సమాజమునకందించటమే విద్యార్థి యొక్క ప్రథమ కర్తవ్యము. లోక హితులైన విద్యార్థులు లోకమునకు అపకారం గావిస్తున్నారు. ఇది విద్య యొక్క ప్రధానమైన విలువ కాదు. విద్యార్థులున్న ప్రదేశము ప్రశాంత వాతావరణముతో కూడివుండాలి. దేశ శాంతి భద్రతలు పోషించటానికి కృషి చెయ్యాలి. కాని యీనాటి విద్యార్థులున్న ప్రదేశము మహా అశాంతిగా రూపొందుతోంది. కనుక విద్యావిధానములో కూడా అనేక రకములైన మార్పులు తెప్పించాలి. నీతి నిజాయితీలతో కూడిన శీలమును మనం పోషించుకోవాలి. పరోపకార సంబంధమైన భావములు మనలో అభివృద్ధి కావాలి. 18 పురాణముల యొక్క ప్రధానమైన సారము ఇదియే. పరోపకారాయ పుణ్యాయ పాపాయ పరపీడనం. మన చేతులు ఎప్పుడూ సహాయమైనవిగా వుండాలి. ఇతరులకు అపకారం చేసే దానిలో మన హస్తములు ప్రవేశించరాదు. సర్వులయందు వున్న పరమాత్మ తత్వాన్ని గుర్తించటానికి మనం ప్రయత్నించాలి. ఎవరికి అపకారం చేసినా పరమాత్మకే అపకారం చేస్తున్నామనే విశ్వాసం మనలో అభివృద్ధి కావాలి.

విద్యార్థులారా! కేవలం పట్టములందుకున్నంత మాత్రమున మనం విద్యార్థులము కాము. మనం ఏనాడు ప్రజలకు మన సహాయమును అందిస్తామో అప్పుడే మనము సరియైన విద్యార్థులుగా రూపొందుతాము. ప్రజాసేవలో మనం పాల్గొనాలి. సేవ నిమిత్తమై అభ్యసించునదే విద్య. ధనార్జన నిమిత్తమై అభ్యసించినది కాదు విద్య. దయా హృదయులు కావాలి. దయగల హృదయమే దైవ మందిరము. కనుక విద్యార్థులే భవిష్యత్తులో అధ్యాపకులుగా మారతారు. ఈనాడొక పెద్ద సమస్య. ఉత్తమ అధ్యాపకులు లేకనా లేక ఉత్తమ విద్యార్థులు లేకనా యీ విద్యావిధానము యీ పెడమార్గము పడుతున్నది. నా వుద్దేశ్యము మనగా

422118906

యీనాటి అధ్యాపకులు కూడా పూర్వము విద్యార్థులే. ఈనాటి విద్యార్థులే భవిష్యత్తులో అధ్యాపకులు కనుక విద్యార్థులు సరియైనటువంటి వారుగా తయారు కావాలి. సరియైన విద్యార్థులే సరియైన అధ్యాపకులుగా రూపొందుతారు. కనుక నేను యీ విద్యాసంస్థలంతా ప్రారంభించటంలో మూల వుద్దేశము యిదియే. భావి భారతోద్ధారకులు యీనాటి విద్యార్థులు. విద్యార్థులు సక్రమమైన మార్గము నవలంబించినప్పుడు ప్రపంచమంతా సరియైన రీతిలో అభివృద్ధి అవుతుంది. అట్టి విద్యాసంస్థలను సక్రమమైన మార్గంలో, నీతి నిజాయితీ సంబంధమైన తత్వముల చేత వారి హృదయాన్ని నింపినప్పుడే మనదేశము ప్రాచీన సంస్కృతిని తిరిగి పొందగలదు. పూర్వీకులు గొప్ప పేరుపొందటానికిదియే మూలకారణము. ఆనాటి విద్యావంతులలో సహనము సానుభూతి నిండి వుండేవి. సత్యధర్మ జీవితాన్ని వారు గడిపేవారు. కనుక వారి ఆయుః ప్రమాణము కూడా అధికంగా వుండేది. ఈనాటి విద్యార్థులలో యీ పవిత్ర భావము లేశమాత్రము కనుపించటము లేదు. సహన సానుభూతులనేవి వీరికి మరింత దూరంగా వున్నాయి. స్వార్థరహితమైన భావములు వీరికే మాత్రం అందుబాటులో లేవు. అహంకారము, ఆడంబరములే విద్యార్థులయొక్క ప్రధాన లక్ష్యముగా భావిస్తున్నారు. ఇవి విద్యకు మహా విరుద్ధమైన లక్షణములు. అహంకారము వుండకూడదు. ఆడంబరము అంతకంటె వుండకూడదు. ఈ రెండింటిని హతమార్చి వినయ విధేయతలను పెంచుకుందుకు మనం కృషి చెయ్యాలి. విద్యావంతుడవటానికి మూలగుర్తు యేమిటంటె వినయ విధేయతలే. ఈనాడు తల్లిదండ్రులకు తగిన గౌరవ మర్యాదలు అందించటం లేదు. పెద్దలంటె యేమాత్రం లక్ష్యం చేయటం లేదు. ఏదో గొప్ప పట్టములందుకున్నామని వీరు విర్రవీగుతున్నారు. ఈ విర్రవీగటం కేవలం వెర్రితనమే. కాని యిది విద్యయొక్క విశిష్టత కానేరదు. సరైన విద్యావంతులు విధేయతతో, శీల సంపదతో, సత్యధర్మ పరాయణులై ఆచరణజ్ఞానం దాన్ని అందించాలి సమాజానికి.

ఈనాడు జీవిత పరమోపాధికి మనం యేమాత్రం ప్రయత్నం చేయటం లేదు. విద్య యీనాడు యేవిధంగా జీవించాలి అనేది నేర్పుతోంది. కాని జీవితమంటె యేమిటో నేర్పటం లేదు. జీవితమంటె యేమిటో నేర్పేటువంటి విద్యే నిజమైన విద్య. ఈ రకమైన సద్గుణములను మనం అభివృద్ధి గావించుకోవాలి. అట్టి వ్యక్తుల వల్లనే భారత దేశం అన్ని దేశములకు ఆదర్శవంతమైనదిగా రూపొందుతుంది. ప్రాచీన కాలమునుండి పవిత్రమైన భారత దేశము అనేక విధములైన ఆధ్యాత్మిక తత్వాన్ని చాటి, అందించి, ఆదర్శమును కూడా నిరూపించినటువంటిది. పవిత్ర భారత దేశము త్యాగభూమి. యోగభూమి, కర్మభూమి. ఈనాటి విద్యావిధానములో కేవలం భోగభూమిగా మార్చటానికి ప్రయత్నిస్తున్నారు. అందువలనే నివారణకాని రోగము విద్యాసంస్థలలో యేర్పడిపోయింది. మన మీనాడు సాంకేతిక విజ్ఞాన శాస్త్రమనేది లోకానికెంతో వుపకారము చేస్తోందని భావిస్తున్నాము. ఎంత వుపకారం చేయుచున్నదో అంత అపకారం కూడా చేస్తోంది. దీనిని వుపయోగించుకునే విధానాన్ని మనం గుర్తించాలి. నీరు పవిత్రంగా, తెల్లగా పరిశుద్ధముగా వుంటాయి. అందులో యేమాత్రం దోషం లేదు. కాని పాం

422118907

ఎలాంటి సీసాల్ మనం పోస్తామో అలాంటి రంగుగా అది మారిపోతుంది. కనుక సాంకేతిక విజ్ఞాన శాస్త్రమనేది పవిత్రమైనదే. ఉపయోగకరమైనటువంటిదే. మానవుని యొక్క తెలివితేటలను బాగా పెంచునదే. మేధాశక్తిను ప్రయోగించి దేశానికెంతైనా వుపకారం చేయునదే. కాని అట్టి పరిశుద్ధమైన సాంకేతికమైన తత్వము మానవుని హృదయములో, ఎలాంటి హృదయము కలిగి వున్నాడో అలాంటి వాని హృదయము చేరినప్పుడు అలాంటి రూపాన్నే ధరిస్తుంది.

కనుక పవిత్ర హృదయులు కావాలి. పరిశుద్ధ హృదయులు కావాలి. పారమార్థిక హృదయులు కావాలి. ధార్మిక హృదయులు కావాలి. అదియే విద్యయొక్క ప్రధాన విశిష్టత. ఈనాడు ప్రేమ తత్వం యేమాత్రం కనుపించటంలేదు. హృదయానికి హృదయ సంబంధమైన ప్రేమగా వుండాలి. ప్రేమ యే దైవము. దైవమే ప్రేమ. అట్టి నిస్వార్థ ప్రేమ కలిగిన హృదయమునందు మాత్రమే పరమాత్ముడు ప్రకాశిస్తూ వుంటాడు. సర్వుల హృదయమంనందు పరమాత్ముడు వుండినప్పటికి దైవం మానుష రూపేణా, యీ మనుష్యాకారమైన దైవత్వాన్ని మనం చక్కగా గుర్తించటానికి ప్రయత్నించాలి. మనలో అవ్యక్తంగా వున్న దివ్యత్వాన్ని మనం వ్యక్తీకరింప చేసుకునే శక్తిని మనం పొందాలి. కనుక మనం ప్రాచీన సాంప్రదాయములను మనం చక్కగా విశ్వసించి దానిని ఆచరించి దాని యొక్క ఆనందాన్ని మనం అందుకోవాలి.

సమాజములో యీనాడు చాలా అశాంతి అభివృద్ధి అయిపోయింది. అసంతృప్తి అంతకంటె అభివృద్ధి అయిపోయింది. కారణమేమిటి? స్వార్థము, స్వప్రయోజనము మితిమీరిపోయినవి. ఈ స్వార్థ స్వప్రయోజనాలను మనం నిర్మూలం చేయాలి. ఇది కేవలం ఒక్క ఆధ్యాత్మిక మార్గములో తప్ప అన్యమార్గములో మనకు లభ్యం కాదు. విత్తనం మనం భూమిలో పెట్టి పోషించినప్పుడే అది వృక్షముగా మారి ఫలములనందిస్తుంది. ఒక టిన్‌లో పెట్టి నీరుపోస్తే ఆ విత్తనం కుళ్ళిపోతుంది. అదే విధముగనే యీనాటి ప్రేమ తత్వమనేది ఒక ఆధ్యాత్మిక మార్గములో మాత్రమే అభివృద్ధి కాగలదు గాని అన్యమార్గములో కాలేదు.

చదువు. చదువు. చదువు. చదువు వుండవలసిందే. దానికి తోడుగా సంస్కారం కూడా వుండాలి. సంస్కారం లేని చదువు వల్లనే యీనాడు దేశమంతా యింత అల్లకల్లోలంగా మారిపోతోంది. మానవత్వమే నశించి పోయింది. ఇది సంస్కారము లేనటువంటి దోషమే. సంస్కారమనేది కేవలము తల్లి తండ్రుల ద్వారానే మనము అందుకోవాలి. కనుక తల్లితండ్రులు పిల్లలను సరియైన రీతిలో పోషించాలి. విద్యాసంస్థలో చేర్పినంత మాత్రమున మా భాధ్యత తీరిపోయిందని అనుకుంటున్నారు. ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దవలసిన బాధ్యత తల్లితండ్రులది. కాని వారు యింత శ్రద్ధను తీసుకోటం లేదు. కనుకనే పిల్లలు పెడమార్గము పడుతున్నారు. ఆధ్యాత్మికంగా వారి హృదయంలో పవిత్రమైన బీజములు నాటాలి. అది లేకుండా మానవత్వమేమాత్రం రాణించదు. శంకరాచార్యులుగాని, వివేకానందుడుగాని, గాంధీగాని యింకా యిలాంటి ఆదర్శపురుషులంతా తల్లితండ్రుల సంస్కార

422118908

వంతులవటం చేతనే వారి అభివృద్ధికి మూల కారణమయ్యారు. తల్లితండ్రులు ఉత్తమ మార్గము లో వున్నప్పుడే పిల్లలు ఉత్తమ మార్గమును అనుసరిస్తారు. కనుక అధ్యాపకులతో బాటు తల్లి తండ్రులు కూడా విద్యార్థులకు తగినటువంటి ఆదర్శవంతమైన జీవితాన్ని అందించటానికి తగిన కృషి చెయ్యాలి.

నా అనుభవములో నేను అన్నివిధాలా విచారించాను. తల్లితండ్రులే ఈ పిల్లలను పాడు చేస్తున్నారు. వారిది నిజమైన ప్రేమగా రాణించటంలేదు. కృత్రిమమైన ప్రేమగా నిరూపిస్తున్నారు. నిజంగా పిల్లలు అభివృద్ధికి రావాలి. ఆదర్శవంతమైన విద్యార్థులుగా మారాలి. భావి పౌరులుగా తీర్చిదిద్దాలి అనే సత్ సంస్కారములే కనుక వుంటే పిల్లలను ఈవిధముగా బెదగొడ్తారు. ఏదో ఒక భజన చేస్తూనో, ధ్యానం చేస్తూనో లేక జపము చేస్తూనో వుంటే ఆ పిల్లలను అనేక రకములైన మాటలతో బాధపెడుతున్నారు. ఈ చిన్న వయసులో దేనికెందుకు మరా చక్కగా ఉద్యోగం చేసి రిటైర్ అయ్యేముందుగా ఏదో శ్మశానమునకు పోయే ముందుగా జపమాల పట్టుకోవచ్చునని వారి వుద్దేశ్యము. Start early. drive slowly. reach safely. చిన్న వయస్సులోనే మనం వుత్తమ గుణములను అభివృద్ధి పరచుకోవాలి. ఆవిధంగా చిన్న వయస్సులో అభివృద్ధి గావించుకున్న గుణములే మనలో శాశ్వతంగా నిలుస్తాయి. కనుక విద్యార్థులు ఆధ్యాత్మిక మార్గములో, ధార్మిక మార్గములో, సత్యమైన ప్రవర్తనతో తన జీవితాన్ని గడపటానికి పూనుకోవాలి. ఎవరే విధముగా భావించుకున్నా ఫరవాలేదు. మన హృదయానికి మనమే సాక్షి. కనుక హృదయసాక్షిగా మనం పవిత్రమైనవారమనే విశ్వాసము మనలో పోషించుకోవాలి. గ్రంధ పరిచయం కోసం మనమే మాత్రం ప్రయత్నం చేయకూడదు. కేవలం యీనాడు పుస్తకము మస్తకము రెండూ ఒకటిగా భావిస్తున్నారు. ఈ పుస్తకానికెంత అనుభూతినో నీకూ అంతే అనుభూతి కలుగుతుంది. ప్రాక్టికల్ లో పెట్టాలి మనము. నిత్యజీవితములో ఆచరణలో మనం చూపించాలి. అప్పుడే ఆ విద్య యొక్క విశిష్టత మనకు అర్థమవుతుంది. ఎంత మంది విద్వాంసులు లేరు లోకంలో. కాని వారంతా సాధించినదేమిటి? మానసిక శాంతి శూన్యము. చదివినటువంటి విద్యను సంస్కారం తోడు చేసి దానిని ఆచరణలో పెట్టినప్పుడు మానసిక శాంతి లభిస్తుంది

ప్రేమ స్వరూపులైన విద్యార్థులారా! విద్యతో బాటు వినయ విధేయంతలు, ఆదర్శవంతమైన నడతను కూడా మీరు నేర్చుకోవాలి. నీతి లేకపోతే మన జాతి చాలా క్షీణించిపోతుంది. కనుక నీతి మార్గంలో మనం ప్రవేశించి పవిత్రమైన మానవ జాతిని మీరు పోషించాలి. అదియే మీరు చేయవలసిన త్యాగము. కేవలం పొట్టకై బాట్లువేటె స్వార్థము, స్వప్రయోజనముల కోసం జీవించటానికి ప్రయత్నించకండి. ధనమే ప్రధానమని విశ్వసించకండి. Money comes and goes. morality comes and grows. కనుక యీ నీతిని అభివృద్ధి చేయటానికి తగిన కృషి చేయాలి. కన్న తల్లితండ్రులకు కూడను తగిన కీర్తి ప్రతిష్టలు సంపాదించాలి. కొడుకు పుట్టడంతో తల్లితండ్రులకు ఆనందము కాదు. పుట్టిన కొడుకు

422118909

యేనాడు సమాజములో గొప్ప కీర్తిని సంపాదిస్తాడో, ఏనాడు గొప్ప పేరు సంపాదిస్తాడో ఆనాడే కొడుకు పుట్టిన దినము. కనుక మనం యీ సమాజములో మంచి పేరును సాధించాలి. ఆదర్శవంతమైన విద్యార్థి అనే పేరును సంపాదించాలి. మన నీతి అనగా చక్కని నడతనే. పవిత్రమైన మార్గంలో మనం ప్రవేశించాలి.

విద్యయొసగును వినయంబు
వినయమునను కలుగు పాత్రత
పాత్రత వలన ధనము ధనము వలన ధర్మంబు
దానివలన ఐహికాముష్మికంబు బొందు నరుడు.

విద్యలో ప్రధానమైనది వినయమే. ఏదో వాడు చేతకానటువంటి వాడని భావిస్తారేమో అనుకుంటారు. కాదు. కాదు. ఎవరే విధముగానైనా భావించుకోనీ, వినయం మనకు పెద్ద భూషణము. ధర్మమార్గములో మనం సాధించలేనిది లేనే లేదు లోకంలో. ఈ ధర్మానికి అనేక రకములైన ఇబ్బందులు కలుగవచ్చును. దానిని మనము లెక్కచేయరాదు. దానిని మనం అలక్ష్యము గావించి మన ధర్మాన్ని మనం పాటిస్తూ పోవాలి.

పన్నెండు సంవత్సరములు అరణ్యములో వుండినప్పుడు ఒకానొక సమయములో ద్రౌపది ధర్మజుని ప్రశ్నించింది. 'ధర్మజా! నీకంటె మించిన ధర్మజులు లోకంలో లేరు. ప్రతి చిన్న విషయమునందు ధర్మము ధర్మము అని ధర్మమునే మీరు ప్రాణసమానంగా భావించి అనుసరిస్తున్నారు. ఆచరిస్తున్నారు. కాని అట్టి మీకు కనరాని కష్టాలంతా వెంటాడుతూ వచ్చాయి. ఈ ధర్మము మిమ్మల్ని రక్షించింది ఏమిటి?' అని ప్రశ్నించినప్పుడు ధర్మజుడు నవ్వుతూ చెప్పుతున్నాడు. ద్రౌపదీ! నాకిన్ని కష్టములు వెంటాడినప్పటికి, ఇన్ని బాధలు నాకు కలిగినప్పటికిని నేను ధర్మమును వదలకుండా వుంటున్నాను. అదే నా గొప్పతనము అన్నాడు. కష్టములకు, నష్టములకు, దుఃఖములకు, విచారములకు కృంగి మనము ధర్మాన్ని విడువరాదు. మన ధర్మాన్ని ఆ కష్టముల లోపలనే సాధించాలి. అప్పుడే మన గొప్పదనము. అదే ధర్మము యొక్క విశిష్టత. కనుక కష్టమే ఫలితాన్నందిస్తుంది. సుఖము నుండి మనకు సుఖం రాదు.

విద్యార్థులారా! మన జీవితం సుఖం కోసంగాని, కష్టం కోసంగాని కాదు. సుఖ దుఃఖములు రెండూ పుట్టిన స్థానమును మనం సాధించాలి. సుఖములో ఎంత వికారమున్నదో దుఃఖములో కూడా అంత వికారమున్నది. దుఃఖములో ఎంత వికారమున్నదో సుఖములో కూడా అంత వికారమున్నది. ఈ సుఖ దుఃఖములు రెండూ వచ్చిపోయే బంధువుల వంటివే. ఈ రెండూ శాశ్వతం కావు. కనుక యీ రెండింటికి మనం కృంగరాదు. సమాజమునకు ఆదర్శవంతమైన ధర్మాన్ని మనం అనుసరించాలి. మనం పరోపకార సంబంధమైన సేవలలో పాల్గొని, దేశానికి తగిన ఆదర్శాన్ని మీరు అందించాలని నేను ఆశిస్తూ, ఆశీర్వదిస్తూ నా ప్రసంగాన్ని విరమిస్తున్నాను.